


PRGI NO:TGTEL/26/A6501

# జ్యోతి ప్రభంజన

తెలుగు దిన పత్రిక

సంపుటి :01 సంచిక:17 ఎడిటర్: రాపోలు లింగస్వామి 17 -09 -2026 గురువారం

Printed/:Rangareddy , Published By: Hyderabad , Nalgonda, Rangareddy, Mahaboobabad, Medak,worangal,Nizamabad, Adilabad,Karimnagar,Kammam, పేజీలు:4 వెల: 2-00

## రూ.640 కోట్లతో కొత్త తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణం

**అవసరమైన ప్రాంతాల్లో తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయాలకు నూతన భవనాలు**
**చౌదరిగూడ, ఫరూఖ్‌నగర్, ఆర్డీఓ కార్యాలయాలకు భవనాలు మంజూరు చేయాలి**
**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అసెంబ్లీలో విజ్ఞప్తి**

తెలంగాణ శాసనసభ సమావేశాల్లో తహసీల్దార్ కార్యాలయాల భవనాల అంశం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభు త్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రశ్నోత్తరాల సమయంలో చర్చకు వచ్చింది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొం గులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధా నమిస్తూ.రాష్ట్రంలోని పలు ప్రాం తాల్లో తహసీల్దార్ కార్యాలయా లు అద్దె భవనాల్లో కొనసాగుతు న్నాయని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రూ.640కోట్లతో కొత్త తహసీల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఇప్పటికే అవసరమైన ప్రాంతాల్లో కార్యాలయాల నిర్మాణానికి టెండర్లు పిలిచామని, అవసరమైన చోట్ల తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయాలకు నూతన భవనాల ను నిర్మిస్తామని స్పష్టం చేశా రు. ఆదిలాబాద్‌లో నిర్మాణం లో ఉన్న కార్యాలయ భవ నాన్ని త్వరగా పూర్తి చేసి ప్రా



రంభిస్తామని మంత్రి తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గ రెవెన్యూ కార్యాలయాలకు సొంత భవనాలు మంజూరు చేయాలి పరిపాలనా సౌలభ్యం కోసం గత ప్రభుత్వ హయాంలో కొత్త మండలా లను ఏర్పాటు చేసినప్పటికీ, అనేక మండలాల్లో ఇప్పటికీ రెవెన్యూ కార్యాలయాలకు సొంత భవనాలు లేక అధికారులు, సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శాసనసభలో తెలిపా రు. కొత్తగా ఏర్పడిన మండ లాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ముఖ్యంగా జిల్లేడు చౌదరిగూడ మండలంలో తహసీల్దార్ కార్యాలయానికి సొంత భవనం లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అక్కడ నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## 2027లో దేశీయ డెంగ్యూ టీకా!

నాలుగు రకాల వైరస్‌లపై ఒకే టీకాతో రక్షణకు ప్రయత్నం మూడో దశ క్లినికల్ ట్రయల్స్‌లో 'డెంగీఆల్' విజయవంతమైతే 2027 చివరినాటికి అందుబాటులోకి వచ్చే అవకాశం మన తెలంగాణ, హైదరాబాద్: వర్షాకాలం వస్తే చాలు.. డెంగ్యూ భయం వెంటాడుతోంది. ప్రతి ఏడాది వేలాది మందిని ఆసుపత్రుల పాలుచేస్తున్న ఈ వైరస్‌కు దేశీయంగా తయారవుతున్న టీకా త్వరలో అందుబాటులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారత తొలి స్వదేశీ డెంగ్యూ వ్యాక్సిన్ 'డెంగీఆల్' ప్రస్తుతం పెద్దఎత్తున మూడో దశ క్లినికల్ ట్రయల్స్‌లో ఉంది. పరీక్షలు విజయవంతమై నియంత్రణ అనుమతులు లభిస్తే 2027 చివరినాటికి టీకా ప్రజలకు అందుబాటులోకి రావచ్చని ఐసిఎంఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బహల్ తెలిపారు.నాలుగు రకాలపై ఒకేసారి.. డెంగ్యూ వైరస్‌లో ప్రధానంగా డిఇఎన్ వి -1, 2, 3, 4 అనే నాలుగు సెరోటైపులు ఉన్నాయి. ఒక రకంతో



ఇన్ఫెక్షన్ వచ్చిన తర్వాత మిగిలిన రకాలపై పూర్తిస్థాయి రక్షణ ఏర్పడదు. పైగా తదుపరి ఇన్ఫెక్షన్ కొన్ని సందర్భాల్లో తీవ్రమైన డెంగ్యూ వ్యాధికి దారితీసే ప్రమాదం ఉంటుంది. అందుకే నాలుగు రకాల వైరస్‌లపై రక్షణ కల్పించే టీకా అభివృద్ధి కీలకంగా మారింది. డెంగీఆల్‌ను ఐసిఎంఆర్, పానేసియా బయోటెక్ కలిసి అభివృద్ధి చేస్తున్నాయి. నాలుగు సెరోటైపులపై రక్షణ కల్పించడమే దీని లక్ష్యం. 2024లో ప్రారంభమైన మూడో దశ పరీక్షల్లో దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో వాలంటీర్లను చేర్చారు. టీకా భద్రత, ప్రభావం, దీర్ఘకాలిక రక్షణ వంటి అంశాలను పరిశీలిస్తున్నారు. అనుమతుల తర్వాతే ప్రజలకు ప్రస్తుతం టీకా పరీక్షల దశలోనే ఉంది. కాబట్టి ఇది ఇప్పటికే అందుబాటులో ఉన్న వ్యాక్సిన్ అన్న భావన సరికాదు. మూడో దశ ఫలితాలు, నియంత్రణ సంస్థల పరిశీలన, అనుమతుల ప్రక్రియ పూర్తయిన తర్వాతే సాధారణ ప్రజలకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుంది.డెంగ్యూ నివారణలో టీకా కీలకమైన ముందడుగు కావచ్చు. అయితే దోమల నియంత్రణ, నిల్వ నీరు లేకుండా చూడటం, వ్యక్తిగత రక్షణ చర్యలు కూడా కొనసాగాల్సిందే.

## తక్షణమే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చి భూమిని స్వాధీనం చేసుకోండి..

హైదరాబాద్:మాజీ సీఎం కేసీఆర్,కల్వకుంట్ల కుటుంబంపై అసె ంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవ ంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గజ్వేల్ నియోజకవ ర్గంలోని ఎర్రవెల్లిలో ఉన్న కేసీఆర్ ఫాంహౌస్‌పై విచారణకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. నోటీసు లు ఇచ్చి విచారణ జరపాలని.. విచారణ జరపకపోతే అధికారుల పై చర్యలు తప్పవని హెచ్చరించారు. 30రోజుల్లో విచారణ నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు. కేసీఆర్ ఫాంహౌస్‌కు ఎస్సీలను యజమానులుగా చేస్తామని ప్రకటించారు. కేసీఆర్ ఫాంహౌస్ ఆధీనంలో 700 ఎకరాలు ఉందని.. ఫాం హౌస్ భూమిని తేల్చాలని కలె క్టర్‌ను ముఖ్యమంత్రి ఆదేశిం చారు. 30 రోజుల్లోనే కేసీఆర్ ఫాంహౌస్ నుంచి భూమి స్వా ధీనం చేసుకుని పేదలకు వం చుతామన్నారు. ఏ




భూమినైతే శుద్ధిచేశారో అదేభూమికి ఎస్సీ లను యజమానులను చేస్తామ ని ప్రకటించారు. కేసీఆర్‌కు తక్షణం నోటీసులు ఇచ్చి భూ మి స్వాధీనం చేసు కోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సత్యం స్కాంలో ఉన్న భూముల్లోనే కేటీఆర్ ఫాంహౌస్ ఉందన్నారు. సత్యం స్కాంలో ఉన్న భూములు.. కేటీఆర్ బంధువుల పేరుతో బదిలీ అయ్యాయని చెప్పారు. సిద్దిపేట మున్సిపాలిటీ నిధులతో హరీశ్ రావు ఫాంహౌస్‌కు రోడ్లు వేయించినట్లు తెలిపారు. ఇరిగేషన్‌కు తీసుకున్న భూమిలోనే హరీశ్ రావు ఫాంహౌస్ ఉందన్నారు. హైదరాబాద్ బాలానగర్‌లో 120 ఎకరాలను హరీశ్ రావు కుటుంబ సభ్యులు కొల్లగొట్టారని ఆరోపించారు. ఫిర్యాదు చేయడానికి కూడా బాధితులు భయపడుతున్నారని పేర్కొన్నారు.

## ఎస్ఐ వేధిస్తున్నాడని పోలీస్‌స్టేషన్ ఎదుట పురుగుల మందు డబ్బాతో కుటుంబం ఆందోళన

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి ఎస్ఐ రవికుమార్ నుండి ప్రాణహాని ఉందని పోలీస్‌స్టేషన్ ఎదుట ఓ కుటుంబం మొత్తం పురుగుల మందు డబ్బాతో బైఠాయించి నిరసన తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. ఇంటి దారి, భూవివాదంలో కేసుకు



సంబంధించిన ఆధారాలు పరిశీలించకుండానే ఎస్ఐ తమను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని దంతాలపల్లి మండలం తూర్పు తండా గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు గూగులోత్ రూప్‌సింగ్, వారి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఎస్ఐ తమను అసభ్య పదజాలంతో దూషించారని బాధితుల ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి తీవ్రంగా వేధిస్తున్నారని, తమకు ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఐపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## నా బ్యాంక్ ఖాతాలు అన్‌ఫ్రీజ్ చేయండి..




హైదరాబాద్,: ఐబొమ్మ మాజీ నిర్వహకుడు ఇమ్మంది రవి నాంపల్లి కోర్టును ఆశ్రయించారు.ఫ్రీజ్ చేసిన తన డబ్బులను అన్‌ఫ్రీజ్ చేయాలని కోరుతూ కోర్టులో పిటి షన్ దాఖలు చేశారు.ఐబొమ్మ పైరసీ కేసులో అరెస్ట్ అయిన రవి.ఆ తరువాత బెయిల్‌పై విడు దలైన విషయం తెలిసిందే.ఈ కేసు విచారణలో భాగంగా రవికి సంబంధించిన బ్యాంకు అకౌంట్‌లు, ప్రాపర్టీ డిపాజిట్లను పోలీ సులు సీజ్ చేశారు.ఈ క్రమంలో బ్యాం క్ అకౌంట్లు ఫ్రీజ్ చేయడం వల్లఆర్థికంగా ఇబ్బంది లకు గురవుతున్నట్లు రవి కోర్టుకు తెలియజేశా రు. కుటుంబా న్ని పోషించుకోలేక పోతు న్నానని.తన అకౌంట్‌ల ద్వా రా ఫ్రీజ్ చేసిన రూ.3కోట్ల ను అన్‌ఫ్రీజ్ చేయాలని పిటి షన్‌లో రవి కోరారు దీనిపై ఈరోజు నాంపల్లి 9వ అద నపు చీఫ్ జ్యుడీషియ ల్ మె జిస్ట్రేట్ కోర్టు విచారణ చేపట్టనుంది.కాగా.. ఉన్నత చదువుల కోసం విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు వచ్చిన రవి.ఆపై ఐబొ మ్మ వెబ్‌సైట్‌లో పైరసీ సినిమాలు ప్రసారం చేస్తూ కోట్లు సంపాదిం చరనే ఆరోపణలు ఉన్నాయి. చాలా కాలంగా విదేశాల్లో ఉంటూ లగ్జరీ జీవితాన్ని గడిపారు. అంతేకాకుండా దమ్ముంటే పట్టుకోండి అంటూ పోలీసులకే సవాల్ విసిరారు. ఈ విషయాన్ని సీరయస్‌గా తీసుకున్న పోలీసులు. వ్యక్తిగత కారణలతో విదేశాల నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఐబొమ్మ రవి వెంటనే అరెస్ట్ చేసి విచారణ జరిపారు. దాదాపు మూడు నెలల పాటు జైలులో ఉన్న రవిబెయిల్‌పై విడుదలయ్యారు.

## హోటల్‌లో గంజాయి విక్రయం..

హైదరాబాద్, సెప్టెంబర్ 16: భాగ్యనగంలో మరోసారి భారీగా గంజాయి పట్టుబడింది. గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ అధికారులు అరెస్ట్ చేశారు. కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని ఓ హోటల్‌లో గంజాయి విక్రయాలు జరుపుతున్నట్లు గుర్తించారు. నిందితులు హోటల్‌లో చిన్న చిన్న ప్యాకెట్లుగా గంజాయిని విక్రయిస్తున్నట్లు ఎస్‌టీఎఫ్ అధికారులు తెలిపారు. అస్సాంకు చెందిన ధీరజ్ దాస్ (39), రబాలిఅలీ(25)ని అదుపులోకి తీసుకున్న అధికారులు.. వారి వద్ద నుంచి రూ.9 లక్షలు విలువైన 17.1 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.వీరిద్దరూ గతంలో హైదరాబాద్‌లో సెక్యూరిటీ గార్డులుగా పనిచేసినట్లు విచారణలో తేలింది. జీతం సరిపోకపోవడంతో గంజాయి విక్రయాల వైపు మళ్లినట్లు ఎక్సైజ్ విచారణలో బయటపడింది.



# సంపాదకీయం

## ప్రజాసేవకు ప్రతిరూపం కోడెల

నిత్యం ఎంతోమంది పుడుతూ,గిడుతూ ఉంటారు.కానీ చనిపోయి న తర్వాత కూడా కొందరు ప్రజల మధ్య ఇంకా కీర్తి పొందుతూ, వారి తలంపుల్లో జీవిస్తూనే ఉంటారు. అలాంటి అరుదైన ప్రజా నాయకులలో ఒకరు, సేవా తత్పరతకు నిలువుటద్దంగా నిలిచిన ధీశాలి డాక్టర్ కోడెల శివప్రసాద్. పల్నాడు రాజకీయాలకు వన్నె తెచ్చిన నేత. రాజకీయాలను కేవలం అధికారం కోసమేగాక, అణగారిన వర్గాల అభ్యున్నతికి, ప్రజా సంక్షేమానికి ఒక వేదికగా మలచిన మహానేత.గుంటూరు జిల్లా, నకరికల్లు మండలంలోని కండ్లగుంట గ్రామంలో 1947 మే 2న, ఓ సామాన్య వ్యవసాయ కుటుంబంలోకోడెలశివప్రసాద్ జన్మించారు.చిన్ననాడే ఎన్నో కష్టాలను చవిచూశారు.సరైన వైద్య సదుపాయాలు అందక కళ్లముందే తోబుట్టువులను,కన్నతల్లిని కోల్పోయిన విషాదం ఆయన బాల్యాన్ని వెంటాడింది. తాను అనుభవించిన ఆ బాధ మరే కుటుంబానికీ రాకూడదన్న పట్టుదలతోనే వైద్యవృత్తిని ఎంచుకున్నారు. డాక్టరుగా నరసరావుపేటలోఆస్పత్రిని స్థాపించారు.అందరికీ వైద్యం అందిస్తూ'రూపాయి డాక్టర్'గా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారు. కేవలం వైద్యుడిగానే కాకుండా,ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించిన సేవామూర్తిగా ఎదిగారు.ప్రజల కష్టాలను దగ్గరగా చూసిన కోడెల, కేవలం ఒక డాక్టర్‌గా మాత్రమే సమాజంలో మార్పు తీసుకురాలేమని గ్రహించారు. ఎన్టీఆర్ పిలుపునకు స్పందించి, ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీని బలోపేతం చేయడంలోనూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలోనూ ఆయన సేవలు ఎనలేనివి. కోడెల అంటే గుర్తొచ్చేది అభిమానం, ఆప్యాయత,అభివృద్ధి,అలుపెరగని పోరాటం.అందరినీ ఆప్యాయంగా పేరు పెట్టి పిలుస్తూ... సదా వారికి అందుబాటులో ఉంటూ తాను నమ్మిన నాయకుడి కోసం, తనను నమ్ముకున్న కార్యకర్తల కోసం, ప్రజల కోసం నిత్యం పరితపించిన ప్రజానాయకుడు కోడెల.నేడు ఆయన వర్ధంతి సందర్భంగా.. తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి, ముఖ్యంగా పల్నాడు ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్మరించుకోవడం మన బాధ్యత. మూడున్నర దశాబ్దాల ఆయన సుదీర్ఘ రాజకీయ జీవితం? ఎన్నో సంక్షోభాలు, సవాళ్లు, పోరాటాలు, విజయాల సమ్మేళనం. 1983లో నరసరావుపేట నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. అలనాటి అరాచకాలకు ఎదురు తిరిగి, పల్నాటి గడ్డపై అభివృద్ధికి బాటలు వేశారు. 1983 నుంచి 1999 వరకు వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై రికార్డు సృష్టించారు. 2014 లో ఆరోసారి సత్తెనపల్లి నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు అనన్యసామాన్యం.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హోం, ఇరిగేషన్, పంచాయతీరాజ్, సివిల్ సప్లైస్, వైద్య ఆరోగ్య శాఖలలో మంత్రిగా పనిచేసిన కోడెల.. తనకు చంద్రబాబు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ప్రభుత్వంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా, కోడెల నిరంతరం ప్రజా సమస్యలపై గళమెత్తారు. కోటప్పకొండ పవిత్రతను కాపాడేందుకు, ఆలయ అభివృద్ధికి ఆయన చేసిన కృషి అనుపమానం. యువత కోసం విద్యా వాతావరణాన్ని కల్పించడంలో కీలకపాత్ర పోషించారు. పల్నాడు ప్రాంతంలో సాగు, తాగునీరు అందించే వివిధ ఎత్తిపోతల పథకాలు, తాగునీటి ప్రాజెక్టుల సాకారానికి కృషి చేశారు.స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కన్వీనర్‌గా నరసరావుపేట, సత్తెనపల్లిలో స్వచ్ఛతా కార్యక్రమాలను రికార్డు స్థాయిలో నిర్వహించారు. సత్తెనపల్లిలో లక్ష మరుగుదొడ్లు నిర్మించి 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం సంపాదించారు. శ్మశానవాటికల నిర్మాణాలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలతో నియోజకవర్గాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారు. ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసం రాష్ట్రంలోనే తొలిసారిగా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి, దేశంలోనే తొలిసారిగా మహిళా పార్లమెంట్‌ను నిర్వహించిన ఘనత కోడెల శివప్రసాద్‌ది.గ్రామీణ, పేద, వెనుకబడిన వర్గాల ప్రాంతాల్లో మౌలిక వసతులను మెరుగుపరచి సమగ్ర అభివృద్ధికి కోడెల ఆదర్శంగా నిలిచారు. ఒకేసారి యాభై వేల ఇంకుడు గుంతలు తవ్వించి రికార్డు సృష్టించారు. 2017 మే 2న నరసరావుపేటలో 11,987 మంది అవయవదాన పత్రాలు సమర్పించే కార్యక్రమాన్ని నిర్వహించి గిన్నిస్ బుక్ రికార్డు సాధించారు. అన్నగారి కల అయిన బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిని స్థాపించి, దానిని ఆసియాలోనే అత్యుత్తమ ఆస్పత్రిగా తీర్చిదిద్దడంలో కోడెల పాత్ర అమూల్యం. నిజాయితీకి నిలువెత్తు రూపమైన కోడెలపై 2019లో అధికారంలోకి వచ్చిన దుర్మార్గపు ప్రభుత్వం చేసిన తప్పుడు ఆరోపణలు, నిందలు ఆయనను మానసికంగా కుంగదీశాయి. ఈ అవమానాలను తట్టుకోలేక, పరువు కోసం ఆయన తన ప్రాణాలను త్యాగం చేయాల్సి వచ్చింది.డాక్టర్ కోడెల శివప్రసాద్ ఆశయాలకు అనుగుణంగా వారి కుటుంబ సభ్యులు తిరుమల శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకాన్ని, శ్రీశైలం దేవస్థానంలో భక్తుల కోసం వసతిగృహాన్ని ప్రారంభించారు. ప్రజాశ్రేయస్సే ఊపిరిగా బతికిన ఆ మహానేత భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన చేసిన అభివృద్ధి పనులు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే ఉంటాయి. నవ్యాంధ్ర తొలి శాసనసభాపతిగా నాకు ఆయనతో కలిసి పనిచేసే మహత్తరమైన అవకాశం దక్కడం నా అదృష్టంగా భావిస్తున్నాను. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల గుండె ధైర్యంలో, ప్రజల అభిమానంలో, తాను చేసిన అభివృద్ధి పనుల్లో ఎప్పటికీ ఆయన సజీవంగానే ఉంటారు.

## కన్నీళ్లే కానుకగా



నువ్వు నచ్చినప్పుడు ఒకలా
నచ్చనప్పుడు మరోలా మారే మనసులకు
బంధాల లోతు ఎప్పటికీ అర్థం కాదు
అనుబంధాల వెచ్చదనం వారికి తెలియదు
మనసు మారితే మాటలు మారిపోతాయి
మాటలు మారితే మమతలు మాయమవుతాయి
నిన్నటి ఆప్యాయత నేడు పరాయితనమవుతుంది
నిన్నటి చిరునవ్వు నేడు గాయమవుతుంది
బంధం అంటే అవసరానికి దగ్గర కావడం కాదు
అవసరం లేనప్పటికీ తోడుగా నిలవడం
ప్రేమ అంటే నచ్చినప్పుడే పలకరించడం కాదు
నచ్చనప్పుడు కూడా మనసును గౌరవించడం
ఒకరి లోపాల కోసం బంధాన్ని తూచకూడదు
ఒకరి కోపం కోసం అనుబంధాన్ని చంపకూడదు
మనిషిని రోజుకో రూపంలో చూసేవారికి
నమ్మకం అనే దీపం వెలిగించలేరు
వారి చేతుల్లో బంధం ఒక ఆటవస్తువవుతుంది
వారి మాటల్లో ప్రేమ ఒక కాలానుగుణ ముసుగవుతుంది
నమ్మిన హృదయం మాత్రం ప్రతిసారీ
విరిగిన అద్దంలా తననే తాను
గాయపరుచుకుంటుంది
అలాంటి బంధంలో నవ్వులు నిలవవు
ఆప్యాయతలకు చిరునామా ఉండదు
ఎదురుచూపులే మిగిలి రాత్రులు పొడవవుతాయి
ఒంటరితనమే చివరికి తోడవుతుంది
ఇచ్చిన ప్రేమకు ప్రతిఫలం దక్కకపోయి
నాగుండె మాత్రం మౌనంగా రక్తమోడుతుంది
బంధం పేరుతో బాధను మోస్తూ
మనసు ఎన్నిసార్లు తలుపులు మూసుకుంటుంది
నచ్చినప్పుడే ప్రేమించే వారికంటే
నిలిచినంతకాలం ప్రేమించే వారే నిజమైన బంధం
లేకపోతే ఆ బంధం చివరికి కన్నీళ్లే కానుకగా ఇస్తుంది.

రచన : కె.మురళీమోహన్ రాజు, నెల్లూరు.చరవాణి : 9866179385

## బాలాపూర్ మహాగణపతికి కాంగ్రెస్ నేతల ప్రత్యేక పూజలు

### స్పీకర్ గడ్డం ప్రసాద్, కేఎల్ఆర్‌కు ఘన స్వాగతం



బాలాపూర్:జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 16:బాలాపూర్ మహాగణపతిని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, కాంగ్రెస్ నాయకుడు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్)తో పాటు పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహాగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వినాయక మండప కమిటీ చైర్మన్ నిరంజన్‌రెడ్డి, కమిటీ సభ్యులు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, కేఎల్ఆర్‌తో పాటు ఇతర నాయకులను ఘనంగా సన్మానించారు.సామాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా దర్శనంఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. బాలాపూర్ మహాగణపతిని దర్శించుకునేందుకు వచ్చే సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆకాంక్షించారు. భక్తుల సౌకర్యానికి ప్రాధాన్యతనిస్తూ దర్శన కార్యక్రమాలను సజావుగా నిర్వహించాలని నిర్వాహకులను కోరారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ, దేవాలయ కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గత పాలకుల నిర్లక్ష్యంతో తుంగతుర్తి పట్టణం వెనుకబాటు

తుంగతుర్తి సెప్టెంబర్ 16..తుంగతుర్తి పట్టణంలో మెయిన్ రోడ్డుకు దగ్గరలోనే రెండవ వార్డు గత కొన్ని సంవత్సరాలనుండి అటూ ఇటూ రోడ్డు డౌన్‌గా ఉండడంతో ఇటు నుండి అటు నుండి మురికి నీరు వార్డులోనీరునిలిచి అటు రోడ్డు లేక ఇటు మురికికాలువ లేక నీరంతా వీధిలో నిలిచిన పట్టించుకోని గ్రామపంచాయతీసిబ్బంది అని రెండో వార్డుసభ్యుడు శ్రీకాంత్ మాట్లాడుతూ మా గ్రామానికి నూతనప్రభుత్వంలో కూడా రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ ఎన్నో వార్డులలో సిసి రోడ్లు మురికి కాలువలు కట్టిన మా వార్డును మాత్రం ఏమి పనులు చేయక మా వీధి ప్రజలుగగ్గోలు పెట్టిన ఎన్నోసార్లుఎమ్మార్వోకు ఎంపీడీ వోకు వినతిపత్రాలు సమర్పించిన గత కొన్ని సంవత్సరాల నుండి ఈ రెండో వార్డులోని మెయిన్ రోడ్డు నుండి జూనియర్ కాలేజీ పోవడానికి ఈ వీధి నుండే పాత గ్రామానికి వెళ్లాలన్న ఈ వీధి నుండి పోలీస్ స్టేషన్కు పోవాలన్న ఈ వీధి నుండే వెళుతున్నప్పటికీ గత కొన్ని సంవత్సరాల నుండి మా గ్రామానికి ఎన్ని నిధులు వచ్చిన మా వార్డును మాత్రం బాగు చేయలేదు ఇంకా ఎప్పుడు బాగు చేస్తారు సారు అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుకు ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోకపోవడం తో మా గ్రామ ప్రజలు మా గ్రామంలోనా వార్డు చాలా హీనస్థితిలో మురికి కూపాలతో మురికి కాలువల తీయక దర్శనమిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే జిల్లా అధికారులు శాసనసభ్యులు ఎంపీ నిధుల నుండి మా వార్డుకు మురికి కాలువ సిసి రోడ్డు తక్షణమే పెట్టియాలని



కోరుతున్నారు. అదేవిధంగా మా గ్రామానికి వాటర్ ప్లాంట్ కూడా కొన్ని సంవత్సరాల క్రితం ఖరాబై పక్కకు పెట్టడంతో ప్రైవేటు వ్యక్తులు 20 లీటర్ల క్యాన్కు ?10 చొప్పున ముక్కు పిండి వసూలు చేస్తున్నారు అయినా పట్టించుకోని గ్రామపంచాయతీ. మెయిన్ రోడ్డుకు కూతవేటు దూరంలోనే ఎంపీడీవో కార్యాలయం ఉన్నప్పటికీ మా గ్రామంలో ఏ వీధిలో చూసిన అపరిశుభ్రంగా వీధులు ఉన్నప్పటికీ పట్టించుకోరు బ్లీచింగ్ పౌడర్ దోమల ఫాగ్ లేక మా గ్రామానికి చెందిన పలు వార్డుల ప్రజలు జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నామని చెప్పినప్పటికీ నూతన ప్రభుత్వంలో మా గ్రామానికి నిధులు మంజూరు చేసి మా గ్రామాన్ని రక్షించాలని కోరుతున్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఈఎల్‌వీ భాస్కర్

మునుగోడు, జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి, సెప్టెంబర్ 16:మునుగోడు మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో ఈదమ్మ గడ్డ ఉత్సవ కమిటీ



ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ఈఎల్‌వీ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లోగోను ఆయన ఆవిష్కరించారు.అనంతరం గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఈఎల్‌వీ భాస్కర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తూ, సమాజంలో ఐక్యతను చాటాలని ఆకాంక్షించారు.వడ్డేపల్లి, చిట్టంపాడ్-1, నాంపల్లి చౌరస్తా ప్రాంతాల్లోనూ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ఈ ఎల్ వి భాస్కర్ హాజరయ్యారు. ఆయా ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

## ఆడపిల్లల పెళ్లిళ్లకు రూ.20 వేల సాయం.

చిట్యాల,నల్లగొండ: సెప్టెంబర్ 16(జ్యోతి ప్రభంజనం):చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆ గ్రామంలోని తిరుమలా నాథ స్వామి



దేవస్థాన చైర్మన్ ఓర్సు రాజకుమార్ తన వంతు సహాయంగా ఆర్థికసాయం అందించారు. శిరస్సు ముత్యాలు, గుండెపురి బిక్షం, శిరస్సు ఇద్దయ్య కుటుంబాలకు చెందిన కుమార్తెల వివాహాల సందర్భంగా ఒక్కొక్క కుటుంబానికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.20 వేల ఆర్థికసాయం పంపించారు. ఈ మొత్తాన్ని గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం, ఉపసర్పంచ్ ఓర్సు సైదులు ఆ కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆడపిల్లల వివాహాలకు అండగా నిలిచిన ఓర్సు రాజకుమార్‌ను వారు అభినందించారు. కార్యక్రమంలో ఏర్పుల నరసింహ, వార్డు సభ్యులు కురు యాదయ్య, సాగర్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వినాయకుడికి పూజలు, హోమాలు.

చిట్యాల,నల్లగొండ: సెప్టెంబర్ 16(జ్యోతి ప్రభంజనం):చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుకు చెందిన పలువురు దంపతులు హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబసభ్యులతో కలిసి మండపానికి చేరుకున్న భక్తులు వినాయకుడిని దర్శించుకుని



తీర్థప్రసాదాలు స్వీకరించారు.వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మండపాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సిలివేరు మౌనిక శేఖర్, మిట్టపల్లి జ్యోతి కృష్ణ, దుబ్బాక స్వప్న రవీందర్‌రెడ్డి, దోర్నాల మంజుల లక్ష్మీనర్సింహారెడ్డి, దిరిసినపు శోభ సోమయ్య, సిలివేరు సత్తమ్మ వీరయ్య, కమ్మరి దేవి రవి, ముద్దగోని సుజాత లింగయ్య, ముద్దగోని మంజుల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పరిసరాల పరిశుభ్రతపై కలెక్టర్ కన్నెర

**– మెనూ అమలులో నిర్లక్ష్యంపై వార్డెన్‌కు షోకాజ్ నోటీసు జారీకి ఆదేశాలు**
**– పనిచేయని ఆర్వో ప్లాంట్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టాలి**
**– శుభ్రత పాటించకపోతే చర్యలు తప్పవు**
**– వసతి గృహంలో సౌకర్యాలు ఆహార పదార్థాల నాణ్యతపై పరిశీలన**



భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):పాఠశాల పరిసరాల పరిశుభ్రతపై జిల్లా కలెక్టర్ అంకిత్ కన్నెర చేయడంతో పాటు మెనూ అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వార్డెన్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల తండాలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ అక్కడ అపరిశుభ్రతతో పాటు చెత్త ఉండటాన్ని గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం పాఠశాలలోని ఎన్‌సీసీ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ ఎన్‌సీసీలో ఉన్న విద్యార్థుల సంఖ్య గత సంవత్సరం ఉత్తీర్ణత శాతం తదితర వివరాలను ఉపాధ్యాయులు అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.తదుపరి బాలుర వసతి గృహాన్ని పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు అందుతున్న వసతి తాగునీరు పారిశుద్ధ్యం భోజనం తదితర సౌకర్యాలను పరిశీలించారు. కిచెన్ షెడ్ స్టోర్ రూమ్‌లను తనిఖీ చేసి నిల్వ ఉంచిన సరుకులు ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. కిచెన్‌లోని ఆర్వో వాటర్ ప్లాంట్ పనిచేయకపోవడాన్ని గమనించిన కలెక్టర్ అందుకు గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే అవసరమైన మరమ్మతులు చేపట్టి ఆర్వో ప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారికి అందుతున్న సౌకర్యాలు భోజనం తాగునీరు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ నాణ్యమైన పౌష్టికాహారం అందేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం మెనూలో చికెన్ అందించాల్సి ఉన్నప్పటికీ విద్యార్థులకు వడ్డించిన భోజనంలో చికెన్ లేకపోవడాన్ని కలెక్టర్ గమనించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం ఆహారం అందించడంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేస్తూ సంబంధిత వార్డెన్‌కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం ఆరోగ్యం విషయంలో అధికారులు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ శిరీష, ఎంపీడీవో సుచిత్ర, ఉపాధ్యాయులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విపత్తుల సమయంలో ఆపదమిత్రల పాత్ర కీలకం

**– తక్షణ సహాయ చర్యలకు సిద్ధంగా ఉండాలి**
**– భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):విపత్తులు సంభవించిన సమయంలో తక్షణమే స్పందించి ప్రాణ ఆస్తి నష్టాన్ని తగ్గించడంలో ఆపదమిత్రలు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ ఆరవ బెటాలియన్ తెలంగాణ స్పెషల్ పోలీస్ ఆధ్వర్యంలో యువ ఆపదమిత్రల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా 6వ బెటాలియన్‌కు చేరుకున్న కలెక్టర్‌కు బెటాలియన్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ భౌగోళిక వాతావరణ పరిస్థితుల వైవిధ్యం కారణంగా దేశంలో వివిధ రకాల విపత్తులు సంభవించే అవకాశం ఉందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గోదావరి వరదలు ఆకస్మిక వరదలు పట్టణ ప్రాంతాల్లో నీటి ముంపు అటవీ అగ్నిప్రమాదాలు పారిశ్రామిక ప్రమాదాలు తదితర విపత్తులు సంభవించే అవకాశం ఉన్నందున స్థానికంగా శిక్షణ పొందిన యువత అందుబాటులో ఉండటం ఎంతో అవసరమన్నారు. అధికారిక సహాయక బృందాలు సంఘటనా స్థలానికి చేరుకునేలోపు స్థానికంగా శిక్షణ పొందిన ఆపదమిత్రలు తక్షణ సహాయక చర్యలు చేపట్టడం ద్వారా ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చన్నారు. విపత్తుల సమయంలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక అప్రమత్తత సమయస్ఫూర్తి పరిస్థితిని వేగంగా అంచనా వేసే సామర్థ్యం సరైన నిర్ణయం తీసుకునే నైపుణ్యం ఎంతో కీలకమని కలెక్టర్ తెలిపారు. శిక్షణలో భాగంగా ప్రామాణిక నిర్వహణ విధానాలు సమాచార ప్రసారం రెస్క్యూ పరికరాల వినియోగం బృంద సమన్వయం వంటి అంశాలను పూర్తిగా నేర్చుకోవాలని సూచించారు. విపత్తు నిర్వహణ అనేది కేవలం తరగతి గదిలో నేర్చుకునే అంశం కాదని క్షేత్రస్థాయిలో నిరంతర సాధన మాక్ డ్రిల్స్ ద్వారా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాల్సి ఉంటుందని అన్నారు. శిక్షణను పూర్తి ఏకాగ్రతతో తీసుకుని నేర్చుకున్న అంశాలను పదేపదే సాధన చేసి జిల్లాకు ఉపయోగపడేలా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. అవసరమైన రెస్క్యూ పరికరాలు కిట్లను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 6వ బెటాలియన్ కమాండెంట్ పి.సి.వి. రమణ మాట్లాడుతూ విపత్తులు సంభవించిన తొలి కొన్ని నిమిషాలు అత్యంత కీలకమన్నారు. అధికారిక సహాయక బృందాలు సంఘటనా స్థలానికి చేరుకునేలోపు స్థానికంగా శిక్షణ పొందిన ఆపదమిత్రలు వేగంగా స్పందించి ప్రాథమిక సహాయక చర్యలు చేపట్టగలరన్నారు. శిక్షణలో బోట్ నిర్వహణ తాళ్ల సహాయంతో రక్షణ చర్యలు పైకి ఎక్కడం కిందికి దిగడం రాక్ క్లైంబింగ్ వివిధ రకాల ముడుల వినియోగం వంటి ప్రాక్టికల్ అంశాలను పూర్తిగా నేర్చుకోవాలని సూచించారు. శిక్షణలో ఏదైనా అంశం స్పష్టంగా అర్థం కాకపోతే శిక్షకులను అడిగి తెలుసుకుని పదేపదే సాధన చేయడం ద్వారా పూర్తి నైపుణ్యం ఆత్మవిశ్వాసం సాధించాలని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా ఆపదమిత్రలకు జిల్లా కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా శిక్షణ కిట్లను అందజేశారు. విపత్తుల సమయంలో సహాయక చర్యల్లో స్వచ్ఛందంగా పాల్గొనేందుకు ముందుకు వచ్చిన ఆపదమిత్రలకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. శిక్షణ పొందుతున్న ప్రతి ఆపదమిత్రకు మూడు సంవత్సరాల కాలానికి రూ. 5 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించనున్నట్లు వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొత్తం 416 మంది ఆపదమిత్రులకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా తొలి విడతగా 120 మందికి శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమాండెంట్ శ్రీధర్ రాజా, అసిస్టెంట్ కమాండెంట్ మరియా దాస్, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ శిరీష, ఎంపీడీవో సుచిత్ర, పోలీసు రెవెన్యూ విపత్తు నిర్వహణ శాఖల అధికారులు శిక్షకులు ఆపదమిత్రలు తదితరులు పాల్గొన్నారు.




# హమారా ప్రసాద్ ను అరెస్టు చేయండి

**– ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్**
**– జిల్లా ఎస్పీకి ఫిర్యాదు పత్రం**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం): ఎన్నో సేవలందించి అన్ని వర్గాల ప్రజల గుండెల్లో నిలిచిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను అవమానపరుస్తూ భారత రాజ్యాంగాన్ని అవహేళన చేసిన హమారా ప్రసాద్(ఆవారా ప్రసాద్)ను వెంటనే అరెస్ట్ చేయాలని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ డిమాండ్ చేశారు. భారతరత్న అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలను చేసిన హిందూ మతతత్వ ఉగ్రవాది హమారా ప్రసాద్(ఆవారా ప్రసాద్)ను వెంటనే అరెస్ట్ చేయాలని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ నేతృత్వంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు బుధవారం ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ పై హమారా ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సహించరానిదన్నారు. హిందూ మతతత్వ ఉగ్రవాదులతో కుమ్మక్కై డబ్బులకు లొంగిపోయి మత విద్వేషాలకు కులవిద్వేషాలకు వేర్పాటువాదానికి హింసకాండకు దోహదపడుతున్న దుర్మార్గుడు హమారా ప్రసాద్ ను యుఏపిఏ చట్టం కింద అరెస్టు చేసి యావజ్జీవ కారాగార శిక్షను విధించాలని డిమాండ్ చేశారు. ఈనెల 18వ తేదీన రిలీజ్ చేస్తానన్న కల్పిత అంబేద్కర్ పుస్తకాన్ని రిలీజ్ కాకుండా నిరోధించాలని తద్వారా దేశ సమైక్యతకు సమగ్రతకు శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం తలపెట్టిన కొత్తగూడెం బంద్ ను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలియజేశారు.తొలుత అంబేద్కర్ సెంటర్ (పోస్ట్ ఆఫీస్ సెంటర్ )వద్ద గల బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులందరూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతేగాక ఫిర్యాదు మెమోరాండమును అంబేద్కర్ విగ్రహానికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జెబి శౌరి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంతోటి పాల్, అభ్యుదయ వాది సామాజిక వాది



అంబేద్కర్ పూలే వాది మల్లెల రామనాథం, తెలంగాణ ఉద్యమ యోధులు రాష్ట్ర మైనార్టీ నాయకులు సయ్యద్ రషీద్, టిఈఏఎం రాష్ట్ర కన్వీనర్ దాసరి రమేష్, కో కన్వీనర్ శెట్టి కమలాకర్, ప్రముఖ అంబేద్కర్ వాది న్యాయవాది మారపాక రమేష్, అంబేద్కర్ వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పి.సురేందర్, ఎమ్మార్పీఎస్ నాయకులు మోదుగు జోగారావు, జిల్లా మైనారిటీ నాయకులు సల్మాన్ ఖాన్ తోత, జిల్లా మాల మహానాడు నాయకులు సల్లం శంకర్, తిరుపతి, ప్రభాకర్,పురుషోత్తం, రాజేశ్వరరావు, భారత రత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా నాయకురాళ్లు బడికల పుష్పలత, కరీష రత్నకుమారి, కొదురుపాక మీనాక్షి, జోగు రమాదేవి, యువ నాయకులు రత్న,అంబేద్కర్ యువజన సంఘం నాయకులుమద్దెల ఆదర్శ్, కేదాసి కిరణ్, అఫ్రయిమ్ చింటూ, సుమన్, అఖిల్, శివ తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

చిట్యాల,నల్లగొండ: సెప్టెంబర్ 16(జ్యోతి ప్రభంజనం):ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు తక్కువ ఖర్చుతో లభించే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని చిట్యాల ఎంపీడీవో జి.పాండు,పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సతీష్ సూచించారు.చిట్యాల మండలం వనిపాకల గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన పోషణ అభియాన్ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ సిబ్బంది ఏర్పాటు చేసిన పోషకాహార స్టాళ్లను వారు పరిశీలించారు. వివిధ రకాల పోషకాహార పదార్థాలు, వాటి పోషక విలువలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత, పోషకాహార లోపాన్ని



నివారించడంతోపాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ కోన్రెడ్డి మహిపాల్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ మేడి జానకమ్మ, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆయాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

**యువత డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండాలి**

వనస్థలిపురం, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 16:'గణేశ్ సురక్ష సంకల్ప్?2026'లో భాగంగా మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బడుగుల సుమతి, ఐపీఎస్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సహచరి' కార్యక్రమంలో భాగంగా వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రశాంత్‌నగర్‌లోని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద, ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపం వద్ద యువత, కాలనీ వాసులకు పోలీసులు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదం ఉందని, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయం లేదా సరఫరాకు సంబంధించిన సమాచారం ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఏసీపీ



పల్లె కాశిరెడ్డి, ఈగల్ ఫోర్స్ డీఎస్పీ భిక్షపతిరావు, వనస్థలిపురం సీఐ రవిబాబు, ఎస్ఐ గౌతమ్, సహచరి కోఆర్డినేటర్లు మమత, సునీత, గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, శ్రీ కనకదుర్గ దేవాలయ చైర్మన్ సంరెడ్డి భుజంగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలపై రాజకీయ పార్టీలతో సమావేశం

**43 పోలింగ్ స్టేషన్ల వివరాలు, ఎన్నికల ప్రక్రియపై అవగాహన**

పొన్నలూరు, జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 16: ప్రకాశం జిల్లా పొన్నలూరు మండల ఎంపీడీఓ కార్యాలయంలో స్థానిక ఎన్నికలకు



సంబంధించి అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ బి. సతీష్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మండలంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పొన్నలూరు మండల పరిధిలోని 43 పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన వివరాలను అధికారులు రాజకీయ పార్టీల నాయకులకు తెలియజేశారు. అదేవిధంగా స్థానిక ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల ప్రక్రియ, నిబంధనలు, అభ్యంతరాల స్వీకరణ తదితర అంశాలపై నాయకులకు అవగాహన కల్పించారు.ఎన్నికల ప్రక్రియలో రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని అధికారులు సూచించారు. పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన వివరాలను పరిశీలించి, ఏవైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే నిర్ణీత ప్రక్రియలో అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ సమావేశంలో జనసేన పార్టీ కొండపి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, పొన్నలూరు మండల జనసేన పార్టీ నాయకులు పత్తిపాటి మాధవరావు, మిడసల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ సోషల్, డిజిటల్ మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బొల్లంపల్లి సందీప్

హైదరాబాద్, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 16:తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) సోషల్ మీడియా, డిజిటల్ మీడియా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సందీప్‌ను నియమించారు. ఈ మేరకు పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత నియామక ఉత్తర్వుల పత్రాన్ని సందీప్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సందీప్ పార్టీ అధినేత్రి కవితకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అప్పగించిన బాధ్యతలను అంకితభావం, క్రమశిక్షణ, నిబద్ధతతో నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. డిజిటల్ వేదికల ద్వారా పార్టీ కార్యక్రమాల విస్తరణ : పార్టీ సోషల్ మీడియా, డిజిటల్ మీడియా కార్యకలాపాలను రాష్ట్రవ్యాప్తంగా మరింత విస్తరించేందుకు కృషి చేస్తానని సందీప్ తెలిపారు. పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, పార్టీ విధానాలు, కార్యక్రమాలను డిజిటల్ వేదికల ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తానన్నారు.తెలంగాణవ్యాప్తంగా పార్టీ డిజిటల్ ఉనికిని మరింత బలోపేతం చేయడంతో పాటు సోషల్ మీడియాను ప్రజలకు, పార్టీ శ్రేణులకు మధ్య సమన్వయ వేదికగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని చెప్పారు. పార్టీ కార్యకర్తలు, సోషల్ మీడియా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను



గౌరవంగా భావిస్తున్నానని, పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని సందీప్ తెలిపారు. ఈ సందర్భంగా నియామక ఉత్తర్వుల పత్రాన్ని అందజేసిన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితకు మరోసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పాతబస్తీలో బీజేపీ 'సేవా సంకల్ప అభియాన్'కు సన్నాహాలు

**సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు సేవా కార్యక్రమాలు**

హైదరాబాద్, జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 16: ప్రజలకు మరింత చేరువ కావడంతో పాటు సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి అండగా నిలవడమే లక్ష్యంగా 'సేవా సంకల్ప అభియాన్‌ను నిర్వహించనున్నట్లు బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి. ఆనంద్ గౌడ్ తెలిపారు. హైదరాబాద్ పాతబస్తీ ఉప్పరిగూడలోని బీజేపీ భాగ్యనగర్ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో అభియాన్ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ సేవా, ప్రజా సంబంధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు జె. నిరంజన్ యాదవ్ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నెల రోజుల పాటు సేవా కార్యక్రమాలతో పాటు ప్రజా సంబంధ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని



నాయకులు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవా సంకల్ప అభియాన్'ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భాగ్యనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శులు పుప్పాల శ్రీనాథ్, ఏ. పండరీనాథ్, బొక్క మధుసూదన్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చందు ప్రదీప్, హైదరాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ కమటి మహేశ్వర, కె. ధర్మతేజ, జిల్లా ఉపాధ్యక్షుడు ముద్దం శ్రీకాంత్ రెడ్డి, తులసి, స్వప్న, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు రామన్ సింగ్, నర్రి సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

**శాలిబండ నుంచి చార్మినార్ వరకు సీపీఎం భారీ ర్యాలీ**
**భూమి, భుక్తి, బానిస విముక్తి కోసం సాగిన పోరాటాన్ని వక్రీకరించలేరు**

హైదరాబాద్, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 16: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం 80 సంవత్సరాల వార్షికోత్సవాల సందర్భంగా సీపీఎం హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శాలిబండ నుంచి చార్మినార్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చార్మినార్ వద్ద సభ ఏర్పాటు చేశారు. సభకు చార్మినార్ జోన్ సీపీఎం కార్యదర్శి అబ్దుల్ సత్తార్ అధ్యక్షత వహించారు. సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి. అబ్బాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎం.డి. అబ్బాస్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం.. బానిస విముక్తి కోసం సాగిన మహత్తర పోరాటమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం. ఆ పోరాట చరిత్రను వక్రీకరించకుండా వాస్తవాలను నేటి తరానికి తెలియజేయాలి" అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సుమారు నాలుగు వేల మంది కమ్యూనిస్టులు అమరులయ్యారని, లక్షలాది ఎకరాల భూమి పంపిణీకి ఆ పోరాటం దోహదపడిందని పేర్కొన్నారు. పోరాట చరిత్రను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఎం.డి. అబ్బాస్ ఆరోపించారు. 1948లో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం అయిన కాలంలో కమ్యూనిస్టుల రైతాంగ పోరాటాన్ని అణచివేసేందుకు సైనిక చర్యలు కొనసాగాయని అన్నారు. ఈ క్రమంలో పలువురు కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను యువత సమగ్రంగా అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు. చరిత్రను యువత అధ్యయనం చేయాలిపి. నాగేశ్వర్ మాట్లాడుతూ కమ్యూనిస్టుల పోరాటంతో గ్రామాల నుంచి వెళ్లిపోయిన దొరలను అనంతరం కాంగ్రెస్ ఖద్దరు టోపీలతో తిరిగి గ్రామాల్లోకి తీసుకువచ్చిందని విమర్శించారు. తెలంగాణ చరిత్రలోని ఈ పరిణామాలను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చారిత్రక



సంఘటనలను వాస్తవాల ఆధారంగా అధ్యయనం చేయాలని సూచించారు. ప్రజా సమస్యలపై పోరాటాలు కొనసాగించాలిజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. రైతులు, కూలీలు, పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడమే వార్షికోత్సవాల ప్రధాన ఉద్దేశమన్నారు. ఆనాటి పోరాట స్ఫూర్తితో నేటి ప్రజా సమస్యలు, కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి. విట్టల్, మీనా, కోటయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎం. బాలు, లాతీఫ్, శశికళ, కిషన్, కృష్ణ, బాబర్ ఖాన్, యాకుబ్, శ్రీను, షకీల్, నసీర్ భాయ్, మహబూబ్ అలీ, గులాం నసీర్, భజరంగ్, వెంకటేష్, ఫహీమ్, అమీర్ అలీ, షాజిత్, మహేజాబిన్, యాస్మిన్, జ్యోతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

# నిర్బంధాలతో పోరాటలను అడ్డుకోలేరు

**– సిఐటియు జిల్లాకార్యదర్శి ఎజె.రమేష్**
**– నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ సీఐటీయూ సామూహిక దీక్ష**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):ప్రభుత్వం నిర్బంధాలతో పోరాటాలను అడ్డుకోలేదని సిఐటియు జిల్లాకార్యదర్శి ఎజె.రమేష్ అన్నారు. సీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్ సెంటర్ లో కార్మిక ప్రజా పోరాటాలపై రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీకార్మిక వర్గానికి అనేకహామీలు ఇచ్చి అమలు చేస్తామని తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి నేటి వరకు అమలు చేయలేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు గడిచినప్పటికీ కార్మిక వర్గానికి ఇచ్చిన హామిలలో ఒక్క హామీ కూడాఅమలుపరచలేదన్నారు. కార్మిక వర్గం తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన పోరాటాలు చేస్తుంటే రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తుందన్నారు. అర్ధరాత్రి పూట మహిళా కార్మికుల ఇండ్లకు వెళ్ళి దౌర్జన్యపూరితంగా వ్యహరిస్తున్నారని పెర్కొన్నారు. మహిళాకార్మికులంటే ప్రభుత్వానికి చులకన భావంవుందన్నారు. నిర్బంధం ఇదే రూపంలో కొనసాగిస్తే ప్రతిఘటన కూడా తీవ్రస్థాయిలో ఉంటుందని హెచ్చరించారు. భవిష్యత్తులో మరిన్ని సమరసిల పోరాటాలకు కార్మిక వర్గం సమయతమవుతుందని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల ప్రకారం కార్మికుల వేతనాలు పెంచాలని స్కీమ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని రాష్ట్రంలోని ప్రతి కార్మికుడికి పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం సిఐటియు తోటి రాష్ట్ర ముఖ్యమంత్రి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఖరిలో మార్పు రాకపోతే గత పాలకులకు పట్టిన పరిస్థితి ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో కనీసం ధర్నా చేసుకునేందుకు కూడా అనుమతిని నిరాకరిస్తున్నారు. ఇది కార్మికుల హక్కులను అప్రాజాస్వామికంగా నిరాకరించటమేనని ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదనిఅన్నారు. కార్మిక పోరాటాలకు సిపిఎం అండగా ఉంటుందని తెలిపారు. పోలీసుల చర్యల మూలంగా ప్రజాస్వామ్యంలో చట్టబద్ధంగా పనిచేస్తున్న సిఐటియు నాయకులను సంఘ వ్యతిరేక శక్తులుగా చిత్రీకరించడమే అన్నారు. నిర్బంధాన్ని అరెస్టులను ఖండించారు. కార్మిక హక్కులపై కాంగ్రెస్ దాడి చేస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి పేర్కొన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలకు పలువురు సంఘీభావం తెలిపి రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పూర్తిగా అమలు చేయలేదని



ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు, గృహజ్యోతి పథకం మినహా ఏ ఒక్క గ్యారంటీని అమలు చేయలేదని పేర్కొన్నారు. ఆశా వర్కర్స్‌కు వేతనం రూ.18,000 ఇవ్వాలని పిఎఫ్ సౌకర్యం అమలు, గ్రామ పంచాయితీ మున్సిపల్ ఆర్టీసీ విద్యుత్ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ బిల్డింగ్ హమాలీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలపరిష్కారంకోసం ఆందోళన పోరాటాలు చేస్తున్నన్న కార్మికులతో బాధ్యత కల్గిన రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి కార్మిక సమస్యలను పరిష్కరించాలని రైతు సంఘం జిల్లాకార్యదర్శి అన్నవరపుసత్యానారయణ, వ్యవసాయ కార్మికసంఘంజిల్లా అధ్యక్షులు అన్నవరపుకనకయ్య, ఐఎఫ్టియునాయకులు సంజీవ్, ఐద్వానాయకు లక్ష్మి, డివైఎఫ్ఐ నాయకులు బాలరాజు, హరికృకష్ణఎస్ ఎఫ్ ఐ నాయకులు నాగకృష్ణ, టిఆర్ఎస్ నాయకులు సురేష్ డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుండా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్న కార్మికులను అణచివేస్తూ తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించటాన్ని ఖండించారు. సామూహిక దీక్ష ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా జిల్లా కోశాధికారి జి.పద్మ జిల్లా ఆఫీస్ బేరర్లు పిట్టల అర్జున్ దొడ్డ రవికుమార్ ఈసం వెంకటమ్మ భూక్య రమేష్ గద్దల శ్రీను సత్య రాజేష్ ధనలక్ష్మి సిపిఎం నాయకులు నర్సారెడ్డి పాల్గొన్నారు.

# బంజారా భారత్ లక్ష్యం.. ఏక్ జాత్, ఏక్ వత్, ఏక్ సత్

**బంజారాల హక్కుల కోసం రాజ్యాంగబద్ధమైన పోరాటం**
**బంజారా భారత్ రాష్ట్ర నాయకత్వం నేత సీతారామ్ నాయక్**

హైదరాబాద్,జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి, సెప్టెంబర్ 16:బంజారా భారత్ ప్రధాన లక్ష్యం ఏక్ జాత్.. ఏక్ వత్.. ఏక్ సత్" అనే నినాదంతో బంజారా జాతి హక్కుల కోసం రాజ్యాంగబద్ధంగా పోరాటం చేయడమేనని బంజారా భారత్ రాష్ట్ర నాయకత్వం నేత నేనావత్ సీతారామ్ నాయక్ అన్నారు. భారతదేశవ్యాప్తంగా ఉన్న బంజారాలందరూ ఒకే గొడుగు కిందకు వచ్చి, జాతి మొత్తం ఐక్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. బంజారా జాతికి రిజర్వేషన్లు సాధించడంలో కీలక పాత్ర పోషించిన తమ జాతి ముద్దుబిడ్డ, మాజీ మంత్రి ధారావత్ రవీందర్ నాయక్ ప్రతి సందర్భంలోనూ బంజారాల ఐక్యత, హక్కులు, అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిస్తున్నారని తెలిపారు. బంజారా భారత్ అంటే ఒక గుండె ధైర్యం.. ఒక నమ్మకం.. ఒక సంకల్పం.. ఒక భరోసా అని సీతారామ్ నాయక్ పేర్కొన్నారు. బంజారాలు అత్యధిక సంఖ్యలో చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదగాలని, భవిష్యత్తులో పాలనలో కీలక పాత్ర పోషించే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. బంజారాలు అంటే కేవలం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వస్తువులను రవాణా చేసే వారిగా మాత్రమే



ప్రభుత్వాలు, సమాజం భావించకుండా, వారి సామాజిక, రాజకీయ, ఆర్థిక హక్కులను గుర్తించాలని అన్నారు. బంజారా సమాజ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని అన్ని తండాల్లో పర్యటించి, బంజారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటామని తెలిపారు. రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో బంజారా భారత్‌ను మరింత బలోపేతం చేసి, జాతి అభ్యున్నతి కోసం ఐక్యంగా ముందుకు తీసుకెళ్తామని సీతారామ్ నాయక్ అన్నారు.

# విద్యకు "నవ లిమిటెడ్" చేయూత మరువలేనిది

**– జిల్లా విద్యాశాఖ చీఫ్ మానిటరింగ్ ఆఫీసర్ టి.రామారావు**
**– నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 'కంటి' అద్దాల పంపిణీ**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):విద్యాభివృద్ధికి "నవ లిమిటెడ్" సహకారం మరువలేనిదని జిల్లా విద్యాశాఖ చీఫ్ మానిటరింగ్ ఆఫీసర్ టి.రామారావు అన్నారు. పాల్వంచ నవ లిమిటెడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలలో భాగంగా పాల్వంచ ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం పాత పాల్వంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ చీఫ్ మానిటరింగ్ ఆఫీసర్ టి.రామారావు పాల్గొని మాట్లాడారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి 'నవ లిమిటెడ్' చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం సి ఎస్ ఆర్ హెడ్ డి.సుధాకర్ మాట్లాడుతూ నవ లిమిటెడ్ చేస్తున్న ఆరోగ్యం విద్యా జీవనోపాధి కార్యక్రమాలు వివరించారు. గత నెలలో ప్రభుత్వ పాఠశాలలలో నవ లిమిటెడ్ ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యశాల వైద్య శిబిరంలో 1400 మంది విద్యార్థులకు పరీక్షలు చేయగా 170 మందికి ఉచితంగా మందులు



పంపిన తర్వాత కంటిఅద్దాల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సివిల్ హెడ్ వి.గోపాలకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయాలు ఎస్.ప్రభావతి, ఇతర పాఠశాలల టీచింగ్ సిబ్బంది, సిఎస్ఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

printed and published by **Rapolu Lingaswamy**,onbehalf of printed at **SMILYS ONLINE** 6-7-48, Vanasthali Puram Shoping Complex, Dist:Rangareddy,stete:Telangana **Editor: Rapolu Lingaswamy.pone:9908103501**, PRGI **NO:TGTEL/26/A6501 Email: rapolulingaswamy01@gmail.com**